క్లుప్తంగా

ఆన్‌లైన్ నమోదులో తప్పులు రావొద్దు



బాల్కొండ: సమగ్ర కుటుంబ సర్వే వివరాల ఆన్‌లైన్ నమోదులో తప్పులు లేకుండా చేపట్టాలని ఆర్మూర్ ఆర్డీవో రాజుగౌడ్ అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో చేపట్టిన డాటా ఆన్‌లైన్ ఎంట్రీని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా డాటా ఎంట్రీ ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పులు దొర్లిన ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో గంగామోహన్, సిబ్బంది ఉన్నారు.

సభ్యత్వాన్ని త్వరగా పూర్తి చేయాలి



డొంకేశ్వర్(ఆర్మూర్): బీజేపీ ప్రాథమిక సభ్యత్వాన్ని త్వరగా పూర్తి చేసి క్రియాశీల సభ్యత్వాన్ని పొందాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కలిగొట గంగాధర్ కోరారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఆదివారం డొంకేశ్వర్ మండల కేంద్రంలో మండల ఎన్నికల కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. మండలాధ్యక్షుడు పోతుగంటి సురేందర్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశానికి కలిగోట గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై మార్గదర్శనం చేశారు. నాయకులు గంగాధర్, వేణు, సాగర్, ముత్యం, రాజేశ్వర్, నాగరాజు, భూమన్న, మురారి ఉన్నారు.

ఘనంగా ఎన్‌సీసీ దినోత్సవం



పెర్కిట్: ఆర్మూర్ మండలం చేపూర్‌లోని క్షత్రీయ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఎన్‌సీసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ బొమ్మెన హారిక హాజరై, మాట్లాడారు. భారతదేశంలో భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీ పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్‌లు స్వచ్ఛభారత్ అభియాన్‌లో మొక్కలు నాటారు. సాంస్కృతిక కార్యాక్రమాలు నిర్వహించారు. 12వ బెటాలియన్ ఎన్‌సీసీ జిల్లా కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నర్ విష్ణు, ట్రేజరర్ గంగాధర్, ప్రిన్సిపాల్ పాండే, ఎన్‌సీసీ అధికారి వెంకటేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



ఆర్మూర్‌టౌన్: మామిడిపల్లిలో ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు 'బీసీల సమరభేరి' కార్యక్రమ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కొండవీటి శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న బీసీల సమరభేరిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో తక్షణమే బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కోశాధికారి రాంగిరి నర్సయ్య, ప్రభాకర్‌చారీ, దేవిదాస్, సంతోష్‌గౌడ్, శ్రీనివాస్, మల్లయ్య ఉన్నారు.

వసతిగృహాల తనిఖీ



బాల్కొండ: మండల కేంద్రంలోని కేజీబీవీ, మహాత్మాజ్యోతిరావు పూలే బాలికల, మైనారిటీ బాలికల విద్యాలయ వసతిగృహాలను ఆదివారం ఎంఈవో రాజేశ్వర్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.

కమ్మర్‌పల్లి మండలంలో..

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లి బీసీ బాలుర వసతి గృహాన్ని ఆదివారం ఎంపీడీవో రాజశ్రీనివాస్ తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. వంట సరుకుల రిజిస్టర్, సరుకులను, విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నేడు పాలెంలో 'లక్ష దీపోత్సవం'

మోర్తాడ్: మండలంలోని పాలెం గ్రామంలో సోమవారం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి కల్యాణం, అన్నపూర్ణ సమేత మహాదేవ స్వామి కల్యాణం, లక్ష దీపోత్సవం నిర్వహించనున్నట్లు పాలెం గ్రామ వైదిక పురోహితులు సాహసం రంజిత్ కుమార్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్నమన్నారు.

బడుల్లో తీరిన పారిశుధ్య సమస్య

- ఆర్మూర్ మున్సిపల్ ఆధ్వర్యంలో పాఠశాలలను శుభ్రం చేస్తున్న కార్మికులు



ఆర్మూర్‌లోని పాఠశాలలో చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ కార్మికులు

ఆర్మూర్‌టౌన్: పాఠశాలలో స్కావెంజర్, అటెండర్‌లు లేకపోవడంతో బడి పరిసరాలను శుభ్రం చేసే వారు లేక చెత్తాచెదారం పేరుకుపోయేది. ఈక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పాఠశాలల పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ యంత్రాంగం చర్యలు చేపట్టింది. మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, మున్సిపల్ కమిషనర్ రాజు ఆదేశాల మేరకు గత వారం నుంచి పాఠశాలలో శానిటేషన్ అధికారులు పారిశుధ్య కార్మికులతో స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. ఆర్మూర్‌తోపాటు పెర్కిట్, మామిడిపల్లిలోని ప్రభుత్వ పాఠశాలలు, మోడల్‌స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సానిటరి ఎస్సై గజానంద్ పర్యవేక్షణలో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు, నిల్వ ఉన్న మురుగునీరు తొలగింపు, మంచినీటి సరఫరా ఏర్పాట్లు, మరుగుదొడ్లను



మరుగుదొడ్లలో బ్లీచింగ్, ఫాగింగ్ చేస్తున్నకార్మికులు

శుభ్రం చేయడం వంటి పనులు చేపడుతున్నారు. ఈ పనులు మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, మున్సిపల్ కమిషనర్‌లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం పారిశుధ్య కార్మికులు చెత్తాచెదారంను తొలగించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. పాఠశాలల సానిటేషన్‌కు సంబంధించి ఎప్పుడు ఎటువంటి అవసరం ఉన్న మున్సిపల్‌శాఖ అధికారుల దృష్టి తీసుకువస్తే పరిష్కరిస్తామని అధికారులు పేర్కొన్నారు. బడుల్లో పారిశుధ్య సమస్య తీరడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్పెషల్ డ్రైవ్ చేపట్టాం..

పాఠశాలల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుధ్య కార్మికులతో చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగిస్తున్నాం. మరుగుదొడ్లలో బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ చేయిస్తున్నాం. శీతాకాలంలో పిల్లలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు చేపడుతున్నాం.

–రాజు, మున్సిపల్ కమిషనర్

బడులను శుభ్రంగా ఉంచాలి..

ఆర్మూర్ పట్టణంను ఆదర్శంగా తీర్చిదిద్దడంతో పాటు పాఠశాలలో పారిశుధ్య పనులను చేపడుతున్నాం. విద్యార్థులు బడి పరిసరాల్లో చెత్తాచెదారం వే యకుండా పాఠశాలను శుభ్రంగా ఉంచుకోవాలి. పాఠశాలలకు సానిటేషన్‌కు సంబంధించి ఏ అవసరం ఉన్నా, నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాం.

–వన్నెల్‌దేవి లావణ్య, మున్సిపల్ చైర్‌పర్సన్, ఆర్మూర్

ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తున్నాం



రెంజల్‌లో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

రెంజల్(బోధన్) : ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వీరన్నగుట్టతండా, బోర్గాం, మౌలాలితండా గ్రామాల్లో ఆదివారం నూతన గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. రెంజల్‌లోని రైతు వేదికలో మండలంలోని 59మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ రైతుకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీని త్వరలో పూర్తి చేస్తామన్నారు. బ్యాంకులు, సహకార సంఘాల్లో జరిగిన సాంకేతిక కారణాలతో కొందరు రైతులకు రుణమాఫీ దక్కలేదని అన్నారు. అలాంటి రైతులు తప్పులను సరిదిద్దుకుని తిరిగి దరఖాస్తు చేసుకుంటే రుణమాఫీకి అర్హులైతారని తెలిపారు. నియోజకవర్గంలోని రైతులు చెరుకు సాగుకు ముందుకు రావాలని సూచించారు. రైతులు, కార్మికుల నిర్ణయం మేరకు ప్రభుత్వం అందరి సూచనలు, సలహాలను తీసుకుని చెరుకు ఫ్యాక్టరీ విషయంలో తగిన నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రతీ నెల ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, గత ప్రభుత్వం చేసిన అప్పులు కట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహేర్‌బిన్ హందాన్, మండల అధ్యక్షుడు మొబిన్‌ఖాన్, నాయకులు సాయరెడ్డి, రాములు, దనుంజయ్, రమేష్‌కుమార్, మొయినోద్దిన్, జాదవ్ గణేష్‌నాయక్, బన్సీనాయక్, సాయిబాబగౌడ్, కుర్మె శ్రీనివాస్, జావీద్, మోహన్, షబ్బీర్, వేణు, వెంకటి, ఇందిరారెడ్డి, కవిత, సవిత తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం





తొండాకూర్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు, రైతులు, రుద్రూర్‌లో..

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని తొండాకూర్ గ్రామంలో ఆదివారం రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీతో పాటు సన్నాలకు బోనస్ ఇచ్చి హామీలను నెరవేర్చడంతో పార్టీశ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గ్రామంలో సంబురాలు నిర్వహించారు. నాయకులు వైఎస్ గంగాధర్, ఫరీద్, దశగౌడ్, గంగారాం, రాజన్న పాల్గొన్నారు.

రుద్రూర్: మండల కేంద్రంలో ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు ఇందూర్ చంద్రశేఖర్, అరుణ్ కుమార్, సరోజి గంగారాం, సంఘమేశ్వర్ రావ్, పత్తి రాము, ఇందూర్ కార్తీక్, పార్వతి ప్రవీణ్, నిస్సార్, సాయిలు, సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

'సింహగర్జన'కు మాలలు తరలిరావాలి



రెంజల్(బోధన్): హైదరాబాద్‌లో డిసెంబర్ 1న నిర్వహించనున్న మాలల సింహగర్జనకు తరలి రావాలని మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి సూచించారు. మండలంలోని నీలా, రెంజల్, దూపల్లి గ్రామాల్లో ఆదివారం ఆయన ఆయా గ్రామాల కమిటీ ప్రతినిధులతో కలిసి కార్యక్రమ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు వత్తాసు పలికే రాజకీయపార్టీలకు భవిష్యత్‌లో మనుగడ లేకుండా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామన్నారు.

వేల్పూర్ మండలకేంద్రంలో..



వేల్పూర్: మండలకేంద్రంలో ఆదివారం మాలల సింహగర్జన పోస్టర్లను మాలసంఘం సభ్యులు ఆవిష్కరించారు. మండలంలోని మాలలంతా అత్యధికంగా హాజరై సింహగర్జనను విజయవంతం చేయాలని వారు కోరారు. నాయకులు బాల్‌రాజ్, తాళ్లరాజన్న, కాంతయ్య, స్వామి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అధికారం కోసమే అడ్డగోలు హామీలు



కమ్మర్‌పల్లి: రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసమే కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా హామీలను ఇచ్చిందని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, కార్యదర్శి దేవరాం అన్నారు. వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలును క్షేత్రస్థాయిలో ఆదివారం వారు పరిశీలించారు. మండలంలోని ఉప్లూర్, హసకొత్తూర్, బషీరాబాద్, చౌట్‌పల్లిలో పర్యటించి, మాట్లాడారు. ఖరీఫ్ రైతు భరోసాకు సున్నం పెట్టి, రబీకి ఇస్తారనే విశ్వాసం కూడా రైతుల్లో లేదని అన్నారు. రైతు రుణమాఫీ కూడా 30 శాతం లోపే జరిగిందన్నారు. గత ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లపై రాయితీ ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం రాయితీ ఊసే ఎత్తడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు సురేష్, బాబన్న, అశోక్, బాలయ్య, సత్తెక్క కిషన్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

వైభవంగా పెద్ద పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్‌లో ఆదివారం పెద్ద పోచమ్మ, మహాలక్ష్మి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా పోతరాజులు నిర్వహించిన కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అమ్మవార్ల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయంలో ప్రతిష్ఠించారు. గ్రామస్తులు నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. వీడీసీ ప్రతినిధులు సోమ దశరత్, కొమ్ముల రవీందర్, సుంకరి విజయ్, బద్దం రమేష్, బోనగిరి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అయ్యప్ప స్వాములకు భిక్ష



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయం ఆవరణలో నేటి నుంచి అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, అయ్యప్ప సేవా సమితి ఆర్మూర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భిక్ష (అన్నదాన ప్రసాదం) వితరణ నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు పెంట జలందర్ అన్నారు. ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప స్వాముల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం నుంచి జనవరి 5వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12.30 గం.ల నుంచి 3గం.ల వరకు భిక్ష ఉంటుందన్నారు. సమితి సభ్యులు ఇరుపాజీ జనార్దన్ గౌడ్, మీసాల రాజేశ్వర్, ధనపల్ శివ, చేపూర్ ధనంజయ్, మీసాల మహేష్, గుడి గోపి, సురేష్‌గోల్డ్, నరేష్ స్వాములు పాల్గొన్నారు.

సనాతన ధర్మాన్ని రక్షించుకోవాలి



ఆర్మూర్‌టౌన్: హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుతూ.. సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని హిమాలయ యోగి సంతు సదానందగిరి మహారాజ్ అన్నారు. పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై గల నవనాథ సిద్ధేశ్వర పరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రం వద్ద ఆదివారం ధ్యాన జ్ఞాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ చక్రానికి ఎంత శక్తి ఉంటుందో పిరమిడ్ ధ్యాన మందిరానికి అంత శక్తి ఉంటుందన్నారు. కేదారేశ్వర ఆశ్రయ వ్యవస్థాపకులు బాలయోగి శ్రీరాములు మహారాజ్, రూరల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, పీఎస్ఎస్ఎం జిల్లా అధ్యక్షుడు సాయిక్రిష్ణారెడ్డి, గంగారాంరెడ్డి, శ్రీనివాస్, దయానంద్, ప్రేమ్‌కుమార్, శ్రీనివాస్, ధ్యానులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

పార్కులో చెత్తాచెదారం తొలగింపు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్టు కాలనీ పార్కులో ఆదివారం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చెత్తాచెదారం తొలగించారు. కమిటీ అధ్యక్షుడు సుంకే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కొక్కర భూమన్న, ఎర్రభూమన్న, కొంతం రాజు, సాయన్న, గణేష్, జీవన్, పతాంజలి, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

దిశ కమిటీ సభ్యుడికి సన్మానం



రుద్రూర్: మండలంలోని అక్బర్‌నగర్ గ్రామానికి చెందిన నడిపింటి నగేష్ జహీరాబాద్ పార్లమెంట్ దిశ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, మాల మహనాడు సభ్యులు ఆదివారం వేర్వేరుగా నగేష్‌ను మండలకేంద్రంలో సన్మానించారు. నాయకులు నట్కరి సాయిలు, నవీన్‌కుమార్, కిశోర్, రాము, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

నవీపేట: మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా బందెల చిరంజీవి నియమితులయ్యారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ ఆదివారం ఆయనకు నియామకపత్రాని అందజేశారు. అలాగే మండల కమిటీ ప్రతినిధులుగా ఒప్పిరి కిషన్, జీవన్, మౌలారంబాబు నియమితులయ్యారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

బాల్కొండ: మండలంలోని పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని వన్నెల్(బి) గ్రామంలో పలువురు బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు అందజేశారు.

ఆర్మూర్ పట్టణంలో..



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని 26వ, 27వ వార్డుల్లో ఆదివారం పలు బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బీజేవైఎం టౌన్ వైస్ ప్రెసిడెంట్ పెద్దోళ్ల భరత్ అందజేశారు. ఈసందర్భంగా బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మారుతీజోషికి ఘన నివాళి



బాల్కొండ: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయ నిర్మాణ వ్యవస్థాపకుడు మారుతి జోషి ఐదవ వర్ధంతి ఆదివారం బాల్కొండలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి అయ్యప్ప భక్తులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

తడ్‌పాకల్‌లో వైద్య శిబిరం



బాల్కొండ: మోర్తాడ్ మండలం తడ్‌పాకల్ గ్రామంలో ఆదివారం స్పందన ఫౌండేషన్ ఆధ్వర్యంలో అపర్ణ ఆస్పత్రి సౌజన్యంతో వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. అంకం జ్యోతి, ప్రకాశ్, ఫౌండేషన్ నిర్వాహకుడు మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ



వేల్పూర్: మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో సర్వసంఘం ప్రహరీ నిర్మాణానికి ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు భూమిపూజ నిర్వహించారు. నాయకులు గాదెపల్లి గంగారెడ్డి, జేమ్స్ గంగారెడ్డి, సొడ శ్రీనివాస్, కిషోర్‌గౌడ్, సర్వసంఘం సభ్యులు బండి గంగారాం, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	మందిర (తెలుగు)-10.30 దేవకి నందన వాసుదేవ (తెలుగు)-1.15 7.30 జిబ్రా(తెలుగు)-4.05 10.25
స్క్రీన్-3 –	మెకానిక్‌రాకీ(తెలుగు)-12.15 6.45 10.00 లక్కీ భాస్కర్(తెలుగు)-3.30
స్క్రీన్-4 –	అమరన్(తెలుగు)-11.35 6.20 మెకానిక్‌రాకీ(తెలుగు)-3.05 లక్కీభాస్కర్(తెలుగు)-9.50

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అమరన్ -10.30 4.25 10.30 లక్కీ భాస్కర్(తెలుగు)-1.30 7.40
స్క్రీన్-3	కంగువ(2డీ-తెలుగు)-10.30 4.30 10.40 అమరన్ -1.30 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కంగువ 3డీ తెలుగు-11.50 3.15 6.40 10.10
స్క్రీన్-2	గ్లాడియేటర్-2 (తెలుగు)-12.10 మట్కా(తెలుగు)-3.35 7.00 క(తెలుగు)-10.25
స్క్రీన్-3	అమరన్(తెలుగు)- 11.45 3.15 6.50 లక్కీ భాస్కర్(తెలుగు)-10.25
స్క్రీన్ -4	క(తెలుగు)-1.00 లక్కీ భాస్కర్(తెలుగు)-4.15 గ్లాడియేటర్(తెలుగు)- 7.30 అమరన్(తెలుగు)- 10.45
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	మట్కా (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	77,300	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	71,317		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బోధన్‌లో కార్తీక వన భోజనం



బోధన్: పట్టణ శివారులోని కమ్మ సంఘం భవనంలో ఆదివారం కార్తీక మాస వన భోజన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు హాజరై మాట్లాడారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు రక్తదానం, పిల్లలు, మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. సామాజిక సేవకులు ముమ్మలనేని రాజశేఖర్, కమ్మ సంఘం బోధన్ శాఖ అధ్యక్షుడు పల్లెంపాటి శివన్నారాయణ, పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

పరుగు పందెంలో ప్రతిభ



వేల్పూర్: వరంగల్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి 10కే పరుగుపందెంలో వేల్పూర్‌కు చెందిన గుగ్గిలం అశోక్ పాల్గొని ద్వితీయస్థానం సాధించాడు. కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రామ్ కుమార్ బహుమతి అందజేశారు.

కస్తుర్బా పాఠశాల తనిఖీ



రుద్రూర్: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. వంటగదిలోని సరుకుల నాణ్యత, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నేడు బసవేశ్వరుడి విగ్రహావిష్కరణ

బోధన్: సాలూర మండలంలోని ఖాజాపూర్‌లో సోమవారం వీరశైవ లింగాయత్ ధర్మ వ్యవస్థాపకుడు మహాత్మా బసవేశ్వరుడి విగ్రహావిష్కరణ నిర్వహించనున్నట్లు గ్రామ వీరశైవ లింగాయత్ సమాజ్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, బేట్‌ముం గ్రామ మఠాధిపతి సిద్ధదయాళ్ శివాచార్య మహారాజ్, మల్లారం ఆశ్రమబాలయోగి పిట్లకృష్ణ స్వామి తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.